జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

బుధవారం | 20 | ఆగస్టు | 2025 | పేజీలు: 11



2

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

రాజేంద్రనగర్ లోని పత్తి కుంట ను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



## భారీ వర్షాలతో నీట మునిగిన సంఘీ గూడ

# ఔటర్ రింగ్ రోడ్ అండర్పాస్

**రాజేంద్రనగర్, ఆగష్టు 19 (ప్రజా జ్యోతి):** భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షం అనే పతంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని సాంఘికుడా చెరువు పూర్తిగా నిలవడంతో అది అలుగు వెల్లి ఆ వరద నీరంతా సంఘీ గూడ చౌరస్తాలోని ఔటర్ రింగ్ రోడ్ పై చేరింది ఆ వరద నీటితో ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పూర్తిగా నీడ మునిగింది. ఔటర్ రింగ్ రోడ్డు కు వెళ్లాల్సిన వాహనాలు ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కడానికి వెళ్లాల్సిన వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ సందర్భంగా శంషాబాద్ టాపిక్ ఏసిపి నాగభూషణం, శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్, హైడ్రా అధికారులు నీట మునిగిన ఔటర్ రింగ్ రోడ్ క్రాస్ ను పరిశీలించారు అనంతరం వరద నీరు వెళ్లేందుకు తగిన ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో




- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- రంగంలోకి దిగిన ట్రాఫిక్ పోలీసులు, హైడ్రా అధికారులు
- వరద కాలువలు ఆక్రమించడం వల్లే వరద నీరంతా రోడ్డుపైకి చేరింది- స్థానికులు
- వరద కాలువలు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి- స్థానిక ప్రజలు
- భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి- శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం

## యువతరం ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి

తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ డా.బండ ప్రకాష్

ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలు



హైదరాబాద్, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి) : యువతరం ఆత్మ విశ్వాసంతో దేశ సమైక్యతకు అభివృద్ధికి ముందడుగు వేయాలని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ డా.బండ ప్రకాష్ అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అబిడ్స్ బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన ముగింపు ఉత్సవాలలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి చైర్మన్ లయన్ డా.కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణం భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. జాతీయ ..మిగతా 2లో

## పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలనే పూజించండి

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



తిరుమలగిరి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాబోయే వినాయక చవితికి ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలనే పూజించాలని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భక్తులు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వినియోగించ కుండా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు అండగా నిలవాలని కోరారు.ముఖ్యంగా వినాయక మండపాల వద్ద విద్యుత్ సౌకర్యాల ఏర్పాటుపై సంబంధిత విద్యుత్ శాఖ ..మిగతా 2లో

## యువతరం ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

బీసీ దళ్ అధ్యక్షులు డా.డి.కుమారస్వామి మాట్లాడుతూ చదువు పూర్తయిన విద్యార్థులు యువకులు నిత్యం కొత్త అంశాలను నేర్చుకోవాలని అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఒక సందేశంలో అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిల్ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ, డా.రవితేజ, కో-ఆర్డినేటర్లు జి.వేణు గోపాల్, బి.సూర్య, అక్తర్ షరీఫ్ లు పాల్గొని ప్రసంగించారు. జాతీయ ఐక్యత అవార్డు-25ను కెపి.శరత్ కుమార్, ప్రొ.బి.విద్యావతి, డా.టి.రాజరాజేశ్వరి, గన్ షామ్, రితీష్ జాగిర్ధర్, పి.సబిత రామకృష్ణ ముదిరాజ్, సిద్దు రెడ్డి, ఫిలోమిన్ సైటిసర్, డా.ఈ.శంకర్, ఇదా భాస్కర్, డా.జి.ఎన్.జగన్, పి.రామకృష్ణ ముదిరాజ్ లను ఘనంగా సన్మానించారు. గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డులను మందడి మహేష్ కుమార్ యాదవ్, హంగత్ సింగ్ మంత్రి, పొట్టేలు శుభోద్ యాదవ్, మహమ్మద్ హినాయత్, డా.మణిరాజ్ వైద్య, జె.శివశాస్త్రి, కుమారి పి.శోభిత రెడ్డి, టి.విద్యాసాగర్ లకు అందజేశారు. ప్రముఖ నృత్య కళాకారిణి కుమారి మేఘనరెడ్డి బృందం నృత్యాలు ఆహుతులను అలరించాయి.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

**రాజేంద్రనగర్‌లోని పత్తి కుంటను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, ఆగష్టు 19 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాబోయే వినాయక చవితి పండగ నిమజ్జనం ఏర్పాట్లపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మంగళవారం జిహెచ్ఎంసి, పోలీస్, విద్యుత్ అధికారులతో కలిసి రాజేంద్రనగర్ లోని పత్తికొండ చెరువును సందర్శించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జనం రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. విగ్రహాల నిమర్జనం సమయంలో ఎక్కడ కూడా చెట్ల కొమ్మలు అడ్డు రాకుండా తొలగించాలని, వేలాడుతున్న విద్యుత్ వైర్లను గురించి సరి చేయాలన్నారు. రోడ్డుపై ఉన్న గుంతలు ఇత్త ప్రాతిపదికన పూజ చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదర్శించారు గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణము జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్, ఎసిపిలు శ్రీనివాస్, బాలాజీ, సిఐలు క్యాస్ట్రో రెడ్డి, రాజు దక్షిణ మండల జోన్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, గణేష్ నవరాత్రి ఉత్సవాల కన్వీనర్ శ్రీధర్, నాయకులు విజయ్ కుమార్, మహేష్, బుక్క ప్రభాకర్ రెడ్డి, విజయ్ కుమార్, ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలతో నీట మునిగిన సంఘీ గూడ

# ఔటర్ రింగ్ రోడ్ అండర్పాస్

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ సంఘీ గూడ చెరువు పూర్తిగా నుండి ఆ వరద నీరు అంతా ఔటర్ రింగ్ రోడ్డు హమిదుల్లా నగర్ చెరువులోకి వెళ్లేందుకు రావడంతో పూర్తిగా మునిగిపోయిందని దానిని ప్రయాణికులకు ఇబ్బందులు కలవకుండా చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని శంషాబాద్ ట్రాఫిక్ ఏసిపి నాగభూషణం






తెలిపారు.

స్థానిక నాయకులు మాట్లాడుతూ సంఘీ గూడా చెరువు పూర్తిగా నిండి అలుగు పారడం జరిగిందని వరద నీరు వెళ్లే ప్రాంతంలో పూర్తిగా స్థానిక నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయడం వల్లే వరద నీరంతా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై చేరిందన్నారు అక్రమంగా వర్ధకాలను ఆక్రమించే నిర్మించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నోసార్లు వరద కాలువల కబ్జా చేశారని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఇకనుంచి అయినా రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు వరద కాలువలను కబ్జామ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వరదా కాలువలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## పర్యావరణ పరిరక్షణకై

# మట్టి విగ్రహాలనే పూజించండి

**మొదటి పేజీ తరువాయి...**

అధికారులు,విద్యుత్ నిపుణుల ద్వారా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా వినాయక విగ్రహాలను తరలించే క్రమంలో యువత అజాగ్రత్త వహించకుండా పూర్తి జాగ్రత్తలు పాటిస్తు వినాయక విగ్రహాలను మండపాలకు తరలించాలని కోరారు.వినాయక మండపాల నిర్వాహకులు స్థానిక పోలీస్,మున్సిపల్,విధ్యుత్,గ్రామపంచాయతీల అనుమతులు తప్పనిసరిగా తీసుకొని ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా మండపాల వద్ద ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టింకు గౌడ్,పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాచుపల్లి 18 ,19 డివిజన్స్ సమస్యలు పరిష్కరించాలి

**సిఐటియు**

**బాచుపల్లి అంబేద్కర్ కాలనీ స్మశాన వాటిక లో మౌలిక సదుపాయాలు కల్పించాలి!**



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 19(ప్రజా జ్యోతి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి అంబేద్కర్ కాలనీలో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సమస్యల సర్వే నిర్వహించడం జరిగింది. అనంతరం సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కమిషనర్ స్థానిక సిఐటియు నాయకత్వం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కమిషనర్ సాబీర్ అలీ  సమస్యల పరిష్కారం కొరకు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ బాచుపల్లి 18 మరియు 19 డివిజన్స్ అంబేద్కర్ కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటిక కబ్జాకు గురి అవుతుందని, వెంటనే కబ్జా నుంచి స్మశాన వాటికను పరిరక్షించి, స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసి గేటును ఏర్పాటు చేయాలని కోరారు. స్మశాన  వాటికలో మౌలిక సదుపాయాలైన విద్యుత్తు సరఫరా, లైట్లు, మంచినీరు , బోరు ఏర్పాటు చేసి స్నానపు గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మరియు పరిశుభ్రతను నెలకొల్పి అంత్యక్రియలు నిర్వహించుటకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. కాలనీలోని పబ్లిక్ బోర్ మోటారు గత నెల రోజులుగా పనిచేయటం లేదన్నారు. స్థానిక ప్రజానీకం నీటి సరఫరా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ కాలనీ లో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కాలనీలో కరెంట్ పోల్స్ 224, 225, 226 ఉన్న గల్లీలో సిసి రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రేణుక ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు అస్తవ్యస్తంగా తయారయ్యి తిరగటానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో ఈ రోడ్డు శాంక్షన్ అయ్యి, శంకుస్థాపన చేసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించలేదన్నారు. కావున వెంటనే రోడ్డు నిర్మాణం కొరకు బడ్జెట్ కేటాయించి వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు నీరుడి యాదయ్య, కర్రె నవీన్, కే ఆంజనేయులు, బైండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షుని మహేష్ కుమార్ గౌడును ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఘనంగా శాల్వా పూలమాలతో సన్మానించిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ ఆగస్టు19 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం రోజు హైదరాబాద్ గాంధీభవన్లో తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సమక్షంలో వందమంది బిఆర్ఎస్ కార్యకర్తలు చేరడం జరిగింది. ఈ సందర్భంలో టిపిసిసి మహేష్ కుమార్ గౌడును, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని,నావంద్గి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాలాల్ నర్సింలు గౌడ్, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సాదియా బేగంకు బంగారు పతకం.



**పరిగి, ఆగష్టు 19 (ప్రజాజ్యోతి) :**

పరిగి నియోజక వర్గానికి చెందిన ఎండి  నసీరుద్దీన్ (డిఎస్ టి వో) కుమార్తె సాదియా బేగంకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం ఏ ఇంగ్లీష్ 2023- 24 ఓయూ టాపర్ గా బంగారు పతకం లభించింది. ఈమె విద్యాభ్యాసం మొదటగా పదో తరగతి పరిగి గౌంసలో గార్సియా ఇంగ్లీష్ మీడియం వికారాబాద్ డిస్టిక్ టాపర్ గా నిలిచింది. ఆ తర్వాత ఇంటర్ గ్లోబల్ జూనియర్ కాలేజ్ పరిగి, స్టేట్ సెకండ్ ర్యాంక్ గా నిల్చింది. ఆ తర్వాత డిగ్రీ శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ పరిగి టాపర్ గా నిలిచింది. ప్రతి విభాగంలో టాపర్ గా నిలిచిన సాదియా బేగం కి ఈ పథకం లభించింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీషులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన సాదియాబేగంకు మంగళవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు.

# తెలంగాణ గవర్నర్ ఇస్రో మాజీ చైర్మన్ నుండి పీహెచ్‌డి డిగ్రీ పట్టా అందుకున్న పోశమొల్ల వెంకటప్ప





**బషీరాబాద్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది పట్టుదలతో చదివి విశ్వవిద్యాలయం పట్టా అందుకోవచ్చని ఆ యువకుడు ఆర్థిక సమస్యలను అధిగమించి ఉస్మానియా యూనివర్సిటీ కన్వకేషన్ లో మంగళవారం రోజు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ వర్మ, ఇస్రో మాజీ చైర్మన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ నుండి పీహెచ్డీ పట్టా అందుకున్నాడు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న మారుమూల ఎక్మాయి గ్రామానికి చెందిన పోశమొల్ల స్వర్గీయ సాయప్ప వెంకటమ్మ దంపతుల చిన్న కుమారుడు పోశమొల్ల వెంకటప్ప అన్నయ్య శామప్ప వారి చదువుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. విద్యాభ్యాసం జడ్పీహెచ్ఎస్ ఎక్మాయి పదవ తరగతి, నిజం కాలేజ్ డిగ్రీ, కాకతీయ యూనివర్సిటీ బిపెడ్, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంపీడీ మరియు పీహెచ్డీ పూర్తి చేశారు. పట్టుదలతో చదివాడు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించాడు అతను సంకల్పంతో ఉస్మానియా యూనివర్సిటీని హ్యాండ్ బాల్ క్రీడాకారుల శరీరక ఫిట్ నేషన్ శరీరక శాస్త్ర లక్షణాలపై ఎంపిక చేసిన శిక్షణ విధానం ప్రభావం అనే అంశంపై విజయవంతంగా పరిశోధన చేశారు. పీహెచ్డీ పట్టా అందుకున్న సందర్భంగా సంతోషంగా ఉందని అన్నారు

# ఎక్మాయి గ్రామం నుండి 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక

**పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి  సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు**



**బషీరాబాద్ ఆగస్టు 19 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండలంలోని ఎక్మాయి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ శామప్ప, 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో మంగళవారం రోజు గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే బుయ్యానిమనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఎక్మాయి గ్రామానికి చెందిన వందమంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడమైనది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ విద్యుత్, రేషన్ కార్డ్స్ , మహిళలకు సంవత్సరానికి 12000, సన్న బియ్యం, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, వంటి పథకాలతో 20 నెలల్లోనే అభివృద్ధిలో ఎంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వచ్చే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత, మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, ఎక్మాయి గ్రామ నాయకులు సాయి రెడ్డి, నర్సింలు, మంజునాథ్, దుస్యాంత్ రెడ్డి, అర్జున్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం,

**- మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,**



**యాలాల్ ఆగస్ట్ 19( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మంగళవారం నాడు వికారాబాద్ లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో యాలాల్ మాజీ ఎంపీపీ వికారాబాద్ జిల్లా ఎలక్షన్ కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా రాష్ట్ర  అధ్యక్షులు రామచంద్ర రావు తో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా పని చేస్తామని పార్టీని బలోపేతం చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కు తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ యువ నేత దేవేందర్ నాయక్ పుట్టిన రోజు వేడుకలు.



**ధారూర్ ఆగస్ట్ 19(ప్రజా జ్యోతి )** మండల బిఆర్ఎస్ పార్టీ యువ నేత నిత్యం ప్రజలతో మమేకమై అందరిని ఆప్యాయతగా పాలకరిస్తూ అందరిని కలుపుకొని పోయే యువ నేత ధారూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సేల్ మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.దేవేందర్ నాయక్ కు రాజకీయ నాయకులు ప్రముఖులు యువ నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎంపీడీఓ విజయలక్ష్మి




**మోమిన్ పేట్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** మంగళవారం మోమిన్ పేట్ మండల తహసీల్దార్ రవీందర్ తో కలిసి మల్లారెడ్డిగూడ, రామ్ నాథ్ గుడుపల్లి మరియు కాస్లాబాద్ గ్రామ పంచాయతీలను సందర్శించి వాగు నీటి మట్టాన్ని పరిశీలించారు. నీటి మట్టం ఎక్కువగా ఉండటంతో, గ్రామస్థులు వాగు దాటకుండా ట్రాక్టర్లు అడ్డంగా పెట్టే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే ఎన్కతల శంకరపల్లి రోడ్డును సందర్శించి, ఆ రోడ్ కింద ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. వాగు ప్రవాహం ఎక్కువగా లేకపోయినా, గ్రామస్థులు వాగులో పడిపోకుండా రహదారి ఇరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గోవర్ధన్ పంచాయతీ కార్యదర్శులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు జైలు

**మోమిన్ పేట్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష జరిమానా విధించడం జరిగిందని మోమిన్ పేట్ ఎస్ ఐ అరవింద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో కుడిగుంట విజయ్ 37 సంవత్సరాలు తండ్రి అడివయ్యా నివాసం మోమిన్ పేట్ అరిగే ఉదయ్ కుమార్ 36 సంవత్సరాలు తండ్రి నర్సింలు నివాస మోమిన్ పేట్ వ్యక్తులకు వికారాబాద్ మార్నింగ్ కోర్ట్ జడ్జి మూడు రోజుల జైలు శిక్ష 3000 జరిమానా విధించారు. కావున ప్రజలు ఎవరు మద్యం సేవించి వాహనాలు నడప రాదని పోలీసులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మదర్సా పై వెంటనే చర్యలు తీసుకోవాలి








### సుల్తాన్ పూర్ గ్రామ హిందువులకు అండగా

### అందెల శ్రీరాములు యాదవ్

### ఏసిపి గారి హామీతో ధర్నాను విరమించుకున్న కాషాయ దళం

**మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా ను తొలగించాలని అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.సుల్తాన్ పూర్ హిందువులకు అండగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఉదయం స్థానిక హిందువులతో కలిసి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గత సంవత్సర కాలంగా అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కి కలెక్టర్ గారికి కమిషనర్ గారికి వినతి పత్రాలు అందజేసిన ఆ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సంబంధం లేని రోహింగ్యాలు మదర్సా లో నివసిస్తున్నారని స్థానికంగా ఉంటున్నటువంటి అనేకమంది హిందువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ధర్నా స్థలానికి ఏసిపి జానకిరామ్ రెడ్డి చేరుకొని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాషాయ శ్రేణులు ధర్నాను విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు, వివిధ క్షేత్రాల నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి



**మోమిన్ పేట్ ఆగస్టు19 ప్రజా జ్యోతి** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి సూచించారు .బుధవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో కాస్లాబాద్ చెరువు నంది వాగు ప్రాజెక్టు వద్ద చెరువు నీటిమట్టం పెరిగి ప్రవహిస్తున్న నీటి ఉధృతిని పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి ప్రజల భద్రత కోసం కింది సూచనలు జారీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు చెరువు పరిసర ప్రాంతాలకు ప్రజలు అనవసరమైనప్పుడు వెళ్ళకూడదు అని అన్నారు. నీటిమట్టం పెరుగుతున్నందున పిల్లలు వృద్దులు చెరువు దగ్గరికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు మత్స్యకారులు రైతులు రాత్రి వేళలో చెరువు దగ్గర కార్యకలాపాలు చేయకుండా ఉండాలని అన్నారు .చెరువు వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చెరువు వద్ద క్రమం తప్పకుండా గస్తీ బలగాలు ఉండాలని అవసరమయ్యే ప్రజలకు తక్షణ సహాయం అందించాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ వెంకట్, ఎస్సై అరవింద్ పోలీస్ సిబ్బంది వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు 71 వ శుభాకాంక్షలు తెలిపిన కుర్నమోని జయేందర్ ముదిరాజ్

### కాకి దశరథ ముదిరాజ్

### కొర్వి సురేందర్ ముదిరాజ్



**మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** ముదిరాజ్ జాతిరత్నం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, మాజీ జిల్లా చైర్మన్, ఎమ్మెల్సీ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ముదిరాజ్ రథసారధి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 71 వ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో ముదిరాజు నాయకులు కలిసి కమల పువ్వులతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా మరెన్నో పదవులు సాధించి అందరికి ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ముదిరాజ్ ఇంచార్జ్ కుర్నమోని జయేందర్ ముదిరాజ్, కాకి దశరథ ముదిరాజ్ , వనపర్తి జిల్లా ఇంచార్జ్ లు కొర్వి సురేందర్ ముదిరాజ్, కాకి రాములు ముదిరాజ్,నల్లగొండ ఇన్చార్జులు బాబురావు ముదిరాజ్, పిట్టల పాండు ముదిరాజ్, ముదిరాజ్ , కందుకూరు మండల యూత్ మహాసభ అధ్యక్షుడు కాకి మధుసూదన్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, ఢిల్లీ యాదయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన హోంగార్డు కుటుంబానికి సైబరాబాద్ పోలీసులు హెచ్ డీ ఎఫ్ సి బ్యాంక్ మద్దతు




శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), డాక్టర్ గజారావు భూపాల్, ఐపీఎస్ మంగళవారం సైబరాబాద్ సిపి కార్యాలయంలో మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన దివంగత హోంగార్డు అధికారి ఎస్.సింహాచలం కుటుంబానికి ₹35,00,000/- చెక్కును అందజేశారు.మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, అదనపు డీసీపీ వీరన్న, మియాపూర్ ట్రాఫిక్ ఏసిపి వెంకటయ్య, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ హెచ్ డి ఎఫ్ సి అధికారులు కె.సత్యనారాయణ రావు, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్,శర్మిష్ట బ్రాంచ్ మేనేజర్ డిఎల్ఎఫ్ సమక్షంలో చెక్కును అందజేశారు. శ్రీకాకుళంకు చెందిన హోం గార్డ్ ఆఫీసర్ ఎస్. సింహాచలం (42) 2007 నుండి సైబరాబాద్ పోలీసులలో పనిచేస్తున్నారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో 07.04.2025న విధుల్లో ఉన్నప్పుడు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన విషాదకరంగా ప్రాణాలు కోల్పోయారు.ఆయన హెచ్ డి ఎఫ్ సి జీతం ఖాతాను నిర్వహిస్తున్న ఒదున, సైబరాబాద్ పోలీసులు ఈ విషయాన్ని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ అధికారులతో సంప్రదించారు, వారు వెంటనే ₹35,00,000/- (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే) వ్యక్తిగత ప్రమాద మరణ కవరేజ్ భీమా కోసం చెక్కును జారీ చేశారు.ఈ సహాయం ఆయన కుటుంబ సభ్యులకు అందించబడింది.ఈ ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర హోం గార్డుల శాఖతో హెచ్ డి ఎఫ్ సి జీతం ఖాతా ప్యాకేజీ కింద అందించబడిన ప్రమాద మరణ బీమా కవరేజ్‌లో భాగమని హెచ్ డి ఎఫ్ సి అధికారులు తెలిపారు. హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ద్వారా 2.26 కోట్ల మొత్తంతో పరిష్కరించబడిన 6వ ప్రమాద క్లెయిమ్ ఇది.

ఈ మొత్తాన్ని త్వరగా మంజూరు చేసినందుకు, తద్వారా కుటుంబానికి సకాలంలో మద్దతు అందించినందుకు సైబరాబాద్ పోలీసులు హెచ్ డీ ఎఫ్ సి బ్యాంక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా పండ్ల పంపిణీ



బొమ్రాస్ పేట ఆగస్టు 19 ప్రజాజ్యోతి:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు బొమ్రాస్ పేట మండల ఫోటోగ్రాఫర్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు మరియు ప్రాథమిక చికిత్స పొందదానికి వచ్చినవారికి డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఫోటోగ్రఫీ అంటే ఛాయాచిత్రకళ ఏదేని వస్తువు లేదా వ్యక్తి యొక్క రూపాన్ని ప్రతిబింబించుట, నేడు సాంకేతికత అభివృద్ధి చెందడంతో దీని విలువ ఎవరికి తెలియదు కానీ 18వ దశాబ్దంలో రూపాన్ని చేతులతో చిత్రించేవారు. కెమెరాల అందుబాటులో రావడంతో ఫిలిం తీసి వాటిని ఫోటోలు గా ఇవ్వడం జరిగేది .ఫోటోలు వ్యక్తుల యొక్క బాల్యాన్ని , యవ్వనాన్ని,వృద్యాపని వారి శరీరంలో వచ్చే మార్పులను చాలా చక్కగా కళ్ళకు వద్దినట్లు చూపిస్తాయి.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ప్రతాప్ కుమార్ .రవి కుమార్. యాదవ్ సాదిక్ పాష. మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సామాజిక వర్గంలోని నిరుపేదలకు స్కాలర్షిప్‌లు అందించాలి

**ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలి**

**జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**




కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి) : రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టె గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 36 గంటల ధర్నా కార్యక్రమములో తెలంగాణ రాష్ట్రం శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో గల పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలోని పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు అందించాలనీ, అంతేకాకుండా సివిల్ సర్వీసులలో ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు వయస్సు 32 నుండి 36 కు పెంచాలని శ్రీధర్ రెడ్డి కోరారు. ఓసి సామాజిక వర్గం వారు పేద వారి కోసం ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గద్దం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కర్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి,డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, ఇతర జిల్లాల నుండి రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఆకులమైలారం గ్రామానికి చెందిన బి.సుదర్శన్ రెడ్డి

**సంతోషం వ్యక్తం చేస్తున్న ఆకులమైలారం గ్రామస్తులు**



మహేశ్వరం,ఆగస్టు 19,(ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం ఆకులమైలారం గ్రామానికి బి.సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బి.సుదర్శన్ రెడ్డి ఎంపికైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఆకుల మైలారంలో 1946 జులై 8న ఓ సాధారణ రైతు కుటుంబంలో ఆయన జన్మించారు. 1971లో హైదరాబాద్‌లోని ఉస్మా నియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. ప్లీడర్ గా పని చేసిన ఆయన 1990లో ఓయూ లీగల్ అడ్వైజర్గా ఉన్నారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007-11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగా సేవలందించిన ఆయన గోవా తొలి లోకాయుక్తగా పనిచేశారు.తమ గ్రామస్థుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికవడంపై ఆకులమైలారం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలి



తిరుమలగిరి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం అందించే విషయంలో పేదల పట్ల అశ్రద్ధ చూపవద్దని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని15మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 4.62లక్షల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖరీదుగా మారిందని,ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఇప్పటికే అనేకమందికి తాను ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు చేయించనట్లు తెలిపారు.మెరుగైన వైద్యం పొందిన తర్వాత వారు సాధారణ స్థితికి చేరుకున్నారని వివరించారు. పేద,ధనిక అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారికి ఆరోగ్య సమస్యలు వస్తుంటాయని,తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,బిఆర్ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,హన్మంతరావు ,నాయకులు నాగులు,అశోక్ యాదవ్,లక్ష్మీపతి ,మహేష్ యాదవ్,గోపిలాల్ చౌహాన్,కూతురు నర్సింహ,బలరాం, సత్యనారాయణ, అబ్బాస్,హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి క్రుషి చేస్తాం : మక్తా గ్రామస్తులు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ గ్రామ శివారులో గల మిదికుంట చెరువు కట్ట మైసమ్మ ఆలయాన్నీ అభివృద్ధి చేస్తామని మక్త గ్రామస్థులు తెలిపారు. మంగళవారం గ్రామస్థులందరూ కలిసి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.త్వరలో ఆలయ అభివ్రుద్ది కమిటీనీ ఏర్పాటు చేసి,కమిటీ ద్వారా సమష్టి నిర్ణయాలు తీసుకొని మన సంస్కృతి,సంప్రదాయ పండుగలు నిర్వహిస్తూ, భక్తులకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని వారు పేర్కొన్నారు

## చేవెళ్లలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నివాళులర్పించిన ఫోటోగ్రాఫర్లు**



**చేవెళ్ల ఆగస్టు 19(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని చేవెళ్ల ఫోటో గ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గుట్టమీది బాలు పాల్గొని ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ... ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని కొనియాడారు. మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే ప్రతి దృశ్యాన్ని ఫోటో రూపంలో బంధించి విలువైన జ్ఞాపకంగా మనతో ఉంచుకోవచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్లు వాడకం పెరిగాక ప్రతి సందర్భాన్ని తీపి గుర్తుగా మల్చుకునేందుకు ఫోటోలను తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్, మహేష్, ప్రవీణ్, దేవేందర్, వెంకటేష్, శ్రీశైలం ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మొండ మార్కెట్లో దళిత యువకుడైన సాయికిరణ్ పై దౌర్జన్యంగా దాడి చేసిన మార్వాడీలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్**

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్**



**కొడంగల్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రం లో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహాన గరం మొండ మార్కెట్లో నడిరోడ్డు పైన పెట్టిన కారును పక్కకు తీయమని మర్యాద పూర్వకంగా మాట్లాడుతుంటే ఆకారణంగా, దౌర్జన్యంగా సాయికిరణ్ అనే దళిత యువకుడ్ని కులం పేరుతో దూషిస్తూ,దాడి చేసిన మార్వాడీలపై వెంటనే ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

అదేవిధంగా మార్వాడి,గుజరాతి,రాజస్థాన్కు చెందిన కొన్ని తెగలు బ్రతుకుతెరువుక కోసం ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడి భాష,సంస్కృతి, సాంప్రదాయాలను దెబ్బతీస్తూ ఇక్కడ అన్ని రంగాల్లో దొంగ దారులో నాసిరకమైన ఉత్పత్తులతో వ్యాపారం చేస్తూ తెలంగాణ కులవృత్తులైన స్వర్ణకారుల(గోల్డ్ స్మిత్), పద్మశాలి(చేనేత),స్వీట్స్, హార్డ్వేర్, కిరాణం అనేక చేతివృత్తులను దెబ్బతీస్తూ ఈ ప్రాంత భాష,సంస్కృతి పై దాడి చేస్తూన మార్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని వాళ్లని అరికట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం! మన తెలంగాణ రాష్ట్రంలో ఇంకా కొన్ని రాజకీయ పార్టీలు మార్వాడీలు ఇచ్చే చందాలు,ఓట్ల కోసం ఈ ప్రాంత ప్రయోజనాలను పక్కకు పెట్టి వారికి సపోర్ట్ చేసే వివిధ రాజకీయ పార్టీలు ఇప్పుడైనా కళ్ళు తెరవండి లేదంటే తెలంగాణ ప్రజలకు హైదరాబాదులో హక్కులు లేకుండా మరో కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చాలని డిమాండ్ చేస్తారు వాళ్ళు , కాబట్టి ఈ ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ వాళ్ల యొక్క దోపిడి, దౌర్జన్యాలను యావత్ తెలంగాణ ప్రజానికం ఎప్పటికప్పుడు పసిగట్టి అరికట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని గుర్తు చేస్తున్నాం!

మన కులవృత్తులు,చేతివృత్తులు, వ్యాపారాలు దెబ్బతిని మనవాళ్లు రోడ్లమీద పడతా ఉంటే మార్వాడి లు ఇచ్చే ఎంగిలి మెతుకుల కోసం సపోర్ట్ చేసే ద

ఏ రాజకీయ పార్టీకైనా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అవసరమైతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సిన అవశ్యకత ఏర్పడుతుందో ఏమో మరి వేచి చూడాల్సిందేనని అన్నారు.

# జి నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్

**బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం**





**శేరిలింగంపల్లి,ఆగస్టు19 (ప్రజాజ్యోతి):** షేక్ పేట్ లోని జి.నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం విజయవ ంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు, కవి,నాటక రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు వారి తల్లిదండ్రులతో చేసిన స్పూర్తిదాయక సంభాషణతో అందరినీ ఆకట్టుకున్నారు.జి. రాఘవ రెడ్డి, అధ్య క్షులు, జి.ఎన్.ఐ.టి.ఎస్.జి.విద్య రెడ్డి, ఉపాధ్యక్షు రాలు, జి.ఎన్.ఐ.టి.ఎస్.డా. కె.రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్, జి.ఎన్.ఐ.టి.ఎస్.ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. ఉదయం లేచే అలవాటు ప్రాముఖ్యతను వివరించారు.ఈ అలవాటు క్రమశిక్షణతోనే సాధ్యమని,ముఖ్యంగా రాత్రివేళల్లో ఎలక్ట్రానిక్ పరికరాలను పరిమితంగా వాడడం ఎంతో అవసరమని సూచించారు.అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ,జీవితంలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు, దృక్పథం ఎలా పెంపొందిం చుకోవాలో విలువైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జి.రాఘవ రెడ్డి, అధ్యక్షులు జి.విద్య రెడ్డి,ఉపాధ్యక్షురాలుబీ డా. కె.రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసంగించారు. విద్యార్థుల ప్రయాణంలో క్రమశిక్షణ,స్వీయ అవగాహన,పట్టుదల యొక్క ప్రాధాన్యతను వివరించారు.విద్యార్థినులు తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీసి,ఉత్తమ వ్యక్తులుగా ఎదగడానికి అవసరమైన సహకార వాతావరణాన్ని అందించడంలో కాలేజీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రఖ్యాతిగాంచిన బహుళ జాతి సంస్థ




**నేడు మార్కెట్లోకి విడుదలైన యు పి ఎస్ ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ కలుపు మందు బ్రూసియా**

**రైతుల ఉత్పాదకత లాభదాయకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి**

**ఇది రైతులకు నమ్మకమైన సమర్థవంతమైన పంటలకు బృసియా**

**ఎస్ ఎ ఎస్ లిమిటెడ్ సౌత్ ఈస్ట్ ఇండియా బిజినెస్ హెడ్ జగదీష్ ఎర్నేని**

**రాజేంద్రనగర్, ఆగస్టు 19.(ప్రజా జ్యోతి)** వ్యవసాయ ఉత్పత్తుల్లో ప్రఖ్యాతిగాంచిన భారతీయ బహుళ జాతి సంస్థ యు పి ఎల్ ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ బృసియా నేడు మార్కెట్లోకి విడుదల అయిందని ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ సౌత్ ఈస్ట్ ఇండియా బిజినెస్ హెడ్ జగదీష్ యెరనేని తెలిపారు. హైదరాబాదులోని మంగళవారం బృందావన్ కాలనీ బేగంపేట్ ఆఫీస్ కార్యాలయంలో కలుపు మందు బృసియా ను మార్కెట్ లోకి విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జగదీష్ ఎర్నేని మాట్లాడుతూ మొదటగా సంస్థ పురోగతిని వివరించారు. భారతదేశంలోని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న పంట ప్రాధాన్యతను వివరించారు. మొక్కజొన్న పంట ఈ ప్రాంతానికి ముఖ్యమైన పంటని ఆయన అన్నారు. బ్రూసియా వంటి వినూత్న పరిష్కారాలు, రైతుల ఉత్పాదకతను, లాభదాయకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇండియా ఫీల్డ్ మార్కెటింగ్ హెడ్ ప్రతాప్ రాంకంబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. బృసియా కలుపు మందు పంటకు సరైన పరిష్కారమని ఇది రైతులకు నమ్మకమైన సమర్థవంతమైన కలుపు నియంత్రణ అందిస్తుందని తెలిపారు. సౌత్ ఇండియా ఫీల్డ్ మార్కెటింగ్ హెడ్ సంగమేశ్వర మాట్లాడుతూ బ్రూసి యా ప్రత్యేకతలు, ప్రాధాన్యతలను వివరించారు. ఇటువంటి అద్భుతమైన ఉత్పత్తిని రైతులకు అందించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ యుపిఎల్ ఎస్ఏఎస్ లిమిటెడ్ భవిష్యత్ వ్యాపార వ్యూహరచన తెలంగాణలో వివరించారు. బ్రూసి యా కలుపు మొక్క ఎంత ప్రభావంతంగా పనిచేస్తుందో వివరించారు. రాష్ట్ర మార్కెటింగ్ హెడ్ కొల్లి అశోక్, నార్త్ తెలంగాణ బిజినెస్ మేనేజర్ ఎం రంజిత్ రెడ్డి, సౌత్ తెలంగాణ బిజినెస్ మేనేజర్ వాసుదేవ రెడ్డి, సౌత్ ఎసెన్షియల్ బిజినెస్ మేనేజర్ చాట్ల శ్రీనివాస్ తదితరులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. రైతులను శక్తివంతులను చేసే వినూత్న పంటల సంరక్షణ, పరిష్కారాలను అందించడంలో యుపిఎల్ ఎస్ ఏ ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. బృసియా ఆవిష్కరణలో యు పి ఎల్ ఎస్ ఏ ఎస్ లిమిటెడ్ సుస్థిరమైన తక్కువ ఖర్చుతో కూడిన రైతు కేంద్రీత సాంకేతిక పరిష్కారాల ద్వారా భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.

# ఎరువుల గోదాములను ఆకస్మిక తనిఖీ చేసిన కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి

**సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి**

**నానో యూరియాపై రైతులు మొగ్గు చూపాలి**

**రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది**





**మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** నానో యూరియాపై రైతులు మొగ్గు చూపాలని కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి జగదీశ్వర్ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు మన గ్రోమోర్ ఎరువుల గోదామంను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా యూరియా స్టాక్ ను ఈ పాస్ మెషీన్ ను పరిశీలించడం జరిగింది. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని యూరియా పట్ల ఎలాంటి ఆందోళన చెంద వద్దన్నారు. రైతులకు అవసరం మేరకే యూరియాను అమ్మాలని అక్కడ ఉన్న స్టోర్ సిబ్బందిని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడుతూ యూరియా నిల్వల గురించి రైతులు అపోహ చెందాల్సిన అవసరం లేదని యూరియా సరిపడా అందుబాటులో ఉందని రైతులకు అవగాహన కల్పించమని అధికారులకు వివరించడం జరిగింది. రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో వరి మొక్కజొన్న పొలాలను సందర్శించి నానో యూరియా వాడకం గురించి రైతులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల వ్యవసాయ అధికారి కవిత వ్యవసాయ విస్తరణ అధికారులు కశ్యప్ శ్రీకాంత్, కేదార్ సింగ్,మన గ్రోమోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు బిజెపి

**21 న చేవెళ్ల కు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు రాక**



**చేవెళ్ల ఆగస్టు 19(ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు చేవెళ్ల మండల పరిధిలో ప్రవాస యోజన (పల్లె పల్లెకు బిజెపి) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ అన్నారు. పల్లె పల్లెకు బిజెపి కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 21 వ రోజు 3 గంటలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చేవెళ్ల పట్టణానికి హాజరవుతారని తర్వాత చనవెల్లి గ్రామంలో రైతులతో సమావేశం ఉంటుందని, అనంతరం ఖానాపూర్ గేట్ ఇంద్ర రెడ్డి నగర్ లో రాత్రి అక్కడి బస చేస్తారని తెలిపారు. 22వ తేదీన ఆలూరు గ్రామంలో 11 గంటలకు మహిళలతో సమావేశం ఏర్పాటు ఉంటుందని అనంతరం మూడు గంటలకు ఇంద్ర రెడ్డి నగర్ లో యువ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జై శంకర్, శర్వలింగం రవీందర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, అశోక్, ఉమా శంకర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి శ్రీనివాస్ తిరుపతిరెడ్డి సందీప్, కృష్ణ, గణేష్, గోవర్ధన్, శ్రీనివాస్ జయసింహారెడ్డి, యోగేష్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈత చెట్ల పెంపకంతో గీత కార్మికులకు ఉపాధి

**అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి**



**చేవెళ్ల ఆగస్టు 19(ప్రజా జ్యోతి):** ఈత చెట్ల పెంపకంతో గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డులో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతు రవీందర్ గౌడ్ పొలంలో 500లకుపైగా ఈత, ఖర్జూర మొక్కలు నాటే కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..నాటిన ఈత మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈత, ఖర్జూర మొక్కలతో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్నారు. వన మహోత్సవం ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారి సీఐ శ్రీలత, ఎస్ఐలు ఖాజామోయినుద్దీన్, వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసులు, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దర్శన్, వెంకట్ రెడ్డి, మల్లేష్, ఖలీమ్, సత్యనారాయణ, జంగయ్య, కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న వైర్ల తొలగింపు



**తిరుమలగిరి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ సర్కిల్ లో విద్యుత్ స్తంభాలకు ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన డిష్,ఇంటర్నెట్ లకు సంబందించిన వైర్లను టిజి ఎస్ పి డి సి ఎల్ సి ఎం డి అదేశాల మేరకు సిబ్బంది మంగళవారం తొలగించారు.అదేవిదంగా బోయినపల్లి,బాలానగర్ డివిజన్ ల లోని దుబాయ్ గేట్,అంజయ్య నగర్,హస్మత్‌పేట్,రాజు కాలనీ,పైప్ లైన్ రోడ్ లలో వేలాడుతున్న ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలు,వైర్లకు అడ్డంకులుగా ఉన్న డిష్,నెట్ కేబుల్స్ తొలగించారు.గత రెండు రోజుల క్రితం రామంతపూర్,ఓల్డ్ సిటీలలో జరిగిన విద్యుత్ ప్రమాదాలలో పలువురు యువకులు మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే.ఈ విషయమై ప్రభుత్వం విద్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో డిష్,ఇంటర్నెట్ వైర్ లను యుద్ద ప్రాతిపాదికన తొలగించినట్లు సంబందిత అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడిఈ లు,ఎఈలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజా రమణారెడ్డికి పదోన్నతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన రాజారాం రెడ్డి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** అరణ్య భవన్ లో ఏం.రాజ రమణారెడ్డి అసిస్టెంట్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ ఆఫీసర్ కి డిప్యూటీ కన్జర్వేటివ్ ఫారెస్ట్ ఆఫీసర్గా పదోన్నతి వచ్చిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన రాజారాం రెడ్డి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చేస్తున్న సేవలను ఇంకా ముందు ఉన్నత స్థాయి శిఖరాల్లో వెళ్లాలని చెప్పి టి జి ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్. శ్రవణ్ కుమార్ గౌడ్. ఎండి భాష.తదితరులు పాల్గొన్నారు.

## కరిగి పోయే కాలంలో ఎప్పటికి నిలిచి పోయేది ఫోటో, వీడియో

**ఘట్ కేసర్, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి)** ఘట్కేసర్ మండలం లో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొక్క శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో కెమెరా సృష్టికర్త లూయిస్ విలియం హెన్రీ జోసఫ్ నైస్ ఫోర్ ల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటో, నేటి జ్ఞాపకాలను రేపటికి అందించేదే ఫోటో, కరిగిపోయే కాలంలో ఎప్పటికీ నిలిచేది ఫోటో అని, ఈ సందర్భంగా అన్నారు.కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు బొక్క శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తాల్క రాములు మాజీ అధ్యక్షులు వెంకట్ ముదిరాజ్ ఉదయ్ కుమార్ మడిపడిగా నరేష్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎంపాల రవీందర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు సీనియర్ ఫోటోగ్రాఫర్లు జ్ఞాన్ కుమార్ మడిపడిగ ఆంజనేయులు మడిపడిగ శ్రీనివాస్ ఫోటో వీడియో

## ఓరా ఓరా పోటీలో అంబేద్కర్ యువజన

# సంఘం అధ్యక్షుని ఎన్నిక

**హిమయత్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు కట్టమీది శ్రీను**

**అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తాం**

**అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కట్టమీది శ్రీను**



**మొయినాబాద్:ఆగస్టు19(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమా యత్ నగర్ వార్డు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కట్టమీది శ్రీను ఎన్నికయ్యారు, ఆదివారం మధ్యాహ్నం నుంచి మొదలైన ఎన్నిక రాత్రి వరకు ఉత్కంఠ భరితంగా ఓరా ఓరా జరిగింది, సాయంత్రం ఎలక్షన్ కమిషన్ ఎన్నికలు లెక్కించి సరికి సమీప ప్రత్యర్థి కుశంగల నవీన్ కుమార్ పై ఐదు ఓట్ల తేడాతో శీను గెలుపొందారు ఉపాధ్యక్షులుగా షాబాద్ సాయికుమార్, సమీప ప్రత్యర్థి కాంజర్ల ప్రమోద్, షాబాద్ మనోహర్, పై విజయం సాధించారు ప్రధాన కార్యదర్శి పైలు శ్రీధర్,సహాయ కార్యదర్శి కట్టమీద అనిల్ కుమార్, కోశాధికారిగా రెడ్డిపల్లి రోహిత్, సహాయ కార్యదర్శిగా కట్టమీద శ్రీకాంత్, క్రీడా అధికారి మల్లెపల్లి ప్రవీణ్ కుమార్ సహాయ క్రీడా అధికారిగా షాబాద్ శ్రావణ్, ఎన్నికయ్యారు ఎన్నికలకు హిమత్ నగర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ షాబాద్ శ్యామ్ రావు, మాజీ వార్డు సభ్యులు జ్యోతి ప్రకాష్, మాజీ వార్డు సభ్యులు మాల యాదయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఈరోజు ఓటమి రేపటి గెలుపుకు పునాది అన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువజన సంఘం నడవాలని వారి ఆశల కోసం యువత పని చేయాలని వారు పిలుపునిచ్చారు వార్డు అభివృద్ధిలో పాలు పంచుకొని పోటీ తత్వంలో ముందుకెళ్లాలని సూచించారు ప్రభుత్వాలు అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చకు వివిధ పథకాల్లో రూపొందిస్తున్నాయని వాటిని సద్వినియోగ పరుచుకునేలా ఎన్నికైన వారు వారికి తోడ్పడాలని కోరారు ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులు కట్టమీది శ్రీను మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే, ఆశయాల కోసం పనిచేయాలని నాపైన నమ్మకంతో ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజా ప్రతినిధులకు, గ్రామ పెద్దలకు, యువకులకు, గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో యువత ముందుండాలని మహనీయుల ఆశాల కోసం పనిచేసే వారికి అంబేద్కర్ యువజన సంఘం తోడ్పాటు అందిస్తుందని అన్నారు,

## పరవళ్లు తొక్కుతున్న కోమటి కుంట

# కొత్త కుంట మైసమ్మ కుంట

**భారీ వర్షాలకు కుంటలు నిండి పారుతున్న నీరు**

**కుంటలు నిండడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన**

**కొంగర కుర్ధు రావిరాల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగం నర్సింహా**



**మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామ పరిధిలోని కోమటి కుంట కొత్త కుంట మైసమ్మ కుంట నుండి పరవళ్ళు తొక్కుతున్న నీటిని చూసి కొంగర కుర్ధు రావిరాల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగం నర్సింహా సంతోషం వ్యక్తం చేశారు. ఆయన తోపాటు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కోమటి కుంట కొత్త కుంట మైసమ్మ కుంట నిండుకుండలా కనిపిస్తున్న నీటిని చూసి ఆనందంతో పరవశమయ్యారు.గత కొన్నేళ్లుగా కుంటలు నిండకపోవడంతో ఎన్నో ఇబ్బందులు పడేవారు కానీ ఇప్పుడు పూర్తిగా కుంటలు నిండి చాపలు పరుగులు తీస్తుంటే వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. ప్రకృతి కరుణించి భారీ వర్షాలు పడడం కుంటలు నిండడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.



## సస్యరక్షణ చర్యలతో

# రైతులకు అధిక దిగుబడులు

**కూరగాయల సాగు రైతులకు పొలంబడి కార్యక్రమం**




**యాచారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో కూరగాయల సాగు చేసే రైతులు సాగులో అధిక దిగుబడులు పొందేందుకు వ్యవసాయ శాఖ విస్తృతంగా పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సౌజన్యంతో మంగళవారం చౌదర్పల్లిలో కూరగాయల సాగు చేసే రైతులకు 2వ పొలంబడితోపాటు, రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. పంటలలో సమగ్ర సస్య రక్షణ చర్యలు, లింగాకర్షక బుట్టలు, మిత్ర పురుగుల ఉపయోగం, సస్య సంరక్షణలో వాటి ప్రాముఖ్యత, వివిధ దశల్లో పంటల్ని ఆకర్షించే పురుగుల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎరువుల అవసరానికి అనుగుణంగా వాడుతూ అవసరమైన నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ నీటిలో కరిగే నానో యూరియా, 19బి19బి19 ఎరువులను పిచికారి చేయాలన్నారు. సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా రైతులు పంటలను తెగుళ్లు, పురుగుల బారి నుండి కాపాడుకోవచ్చున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవప్ప, డిహెచ్ఎస్ఓ సురేష్, ఎంఏఓ రవినాథ్, హెచ్ఈఓ రుక్మిణి, ఏఈఓ రాధా, రైతులు పాల్గొన్నారు.

# పిజెటిఎయూలో ప్రారంభమైన అగ్రికల్చర్

## వెటర్నరీ, ఉద్యాన యూజీ కోర్సుల మొదటి విడత కౌన్సిలింగ్



రాజేంద్రనగర్, ఆగష్టు 19 (ప్రజా జ్యోతి) 2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ యూజీ కోర్సులలో ప్రవేశాలకు మొదటి దశ కౌన్సిలింగ్ మంగళవారం ప్రారంభమైంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్న ఈ కౌన్సిలింగ్ కు పిజెటిఎయూ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ 2025 లో 221 ర్యాంకు సాధించిన పిడిశెట్టి వర్ణిత కు రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాలలో బివిఎస్సీ లో ప్రవేశం కల్పిస్తూ వెటర్నరీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్రతో కలిసి ఆయన ధ్రువపత్రాన్ని అందజేశారు. 262వ ర్యాంకు పొందిన రిగ్వేద్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు. అలాగే 273 ర్యాంకర్ సత్యనారాయణ రెడ్డి, 276 ర్యాంకర్ మధుమిత, 316 ర్యాంకర్ %=%. మధుమిత, 362 ర్యాంకు పొందిన %వా%. హారిచందన వరుసగా రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల మరియు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలల్లో ప్రవేశం పొందారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ తాము ఈ మూడు విశ్వవిద్యాలయాల్లోని కోర్సుల్లో చివరి సీటు నిండే వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కోర్సులలో ఎంత కష్టపడి చదివితే అంత ఫలితం ఉంటుందని చెప్పారు. గుర్తింపు ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాలలోనే చేరి మీ డిగ్రీలకు విలువను జోడించుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణలో కేవలం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే గుర్తింపు ఉందని తెలిపారు.

ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాల అధికారులు డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ రమణారావు, డాక్టర్ శ్రీనివాసన్, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ ఉదయ్ కుమార్,

డాక్టర్ జయలక్ష్మి తో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సన్మాన కార్యక్రమం

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్



శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి): ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలరాం యాదవ్ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీ కి చెందిన గణేష్ యాదవ్ ను సన్మానించడం జరిగింది. గత 15 సంవత్సరాలు గా బొటానికల్ గార్డెన్ నుండి చుట్టుపక్కల ప్రాంతాలలో సరైన రోడ్డు సౌకర్యం లేని సమయం నుండి కొండాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫోటో అంటే ఈ భూ ప్రపంచం పై మనిషి జ్ఞాపకాన్ని రూపాన్ని చూపించేదే ఫోటోగ్రఫీ,ఇలాంటి మంచి వృత్తిని ఎంచుకొని ప్రతి ఒక్కరితో స్నేహ భావంగా మెదిలే గణేష్ ను ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శాలువతో సన్మానించడం జరిగింది,శ్రీనివాస్, నవీన్ ను కూడా సన్మానించడం జరిగింది , ఈ కార్యక్రమంలో బలరామ్ యాదవ్ మరియు రమేష్ యాదవ్ నాగరాజ్ యాదవ్ వెంకటేశ్వర్లు అవదీష్ నారాయణ జయపాల్ రెడ్డి అశోక్ సన్నీ యాదవ్ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు,

# ఆశ వర్కర్ల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మాయ్య

## మండల కన్వీనర్ చందు నాయక్

## ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆశా వర్కర్ల ధర్నా

## సిఐటియు ఆధ్వర్యంలో వైద్యాధికారులకు వినతి



యాచారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): ప్రభుత్వపరమైన ప్రజారోగ్య కార్యక్రమాల్లో ఆశ వర్కర్లు పాల్గొంటూనే గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు విశేషంగా సేవలందిస్తున్నారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మాయ్య, మండల కన్వీనర్ చందు నాయక్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించి సమస్యలపై వైద్యాధికారులకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాయ్య చందు నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు హామీలు ఎన్నో ఇచ్చిందని ఆశ వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచుతామని తద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిందని అన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం వేతనం రూ. 18 వేలు చెల్లించాలని అన్నారు. న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంతోపాటు ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

లేని క్రమంలో ఆందోళన బాట పట్టక తప్పదనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# జయ కృష్ణ సతీమని పద్మజ పార్థివదేహానికి నివాళులర్పించిన

## మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణ రెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి) సీనియర్ ఎన్టీఆర్ పెద్ద కుమారుడు నందమూరి జయ కృష్ణ సతీమని పద్మజ(73) ఆనారోగ్యంతో మంగళవారం నాడు ఉదయం పరమపదించారని తెలిసి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి పార్థివదేహానికి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణ రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మరణించిన మల్లేష్ కుటుంబానికి చేయూత

## మోతుపల్లి మాజీ సర్పంచ్ రాంచందర్



మొయినాబాద్: ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ) మొయినాబాద్ మండల్ పరిధిలోని మోత్కుపల్లి గ్రామనికి చెందిన ఈరుకోల్ల మల్లేష్ మంగళవారం మరణించడంతో మృత్యు కుటుంబానికి మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రత్నం, మల్లేష్ మృత్యు దేవానికి నివాళులు అర్పించి, మరణించిన కుటుంబానికి పరామర్శించారు, మల్లేష్ కుటుంబానికి ధైర్యం చెప్పి పదివేల రూపాయలు, ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ రత్నం,

# గణేష్ ఉత్సవాలపై నేడు సమన్వయ సమావేశం

## సిఐ నందీశ్వర్ రెడ్డి

యాచారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): ఈ ఏడాది గణేష్ నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించనున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సభ్యులకు నేడు సమావేశం నిర్వహించనున్నట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి మంగళవారం తెలిపారు. గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉత్సవాల నిర్వహణపై నేడు మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్ లో మధ్యాహ్నం 2 గంటలకు సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేలా ఉత్సవాల నిర్వాహకులకు కమిటీ సభ్యులకు సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నట్లు స్పష్టం చేశారు. గణేష్ విగ్రహాలను ప్రతిష్టించే మండలంలోని అన్ని గ్రామాల నిర్వాహకులు సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

## సిపిఎస్ రద్దుకై మహా ధర్నాను జయప్రదం చేయాలి

### పిఆర్టియు టీఎస్ మహా ధర్నా గోడ పత్రికలు విడుదల



**యాచారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుమలేష్ గౌడ్, చాట్ల యాదగిరి ఆధ్వర్యంలో మహాధర్నా గోడ పత్రికలను విడుదల చేశారు. ఎంఎల్సి పాల్ రెడ్డి, పిలుపు మేరకు పిఆర్టియు టీఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం సెప్టెంబర్ 1న సిపిఎస్ రద్దు - మహా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాధర్నాలో మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక ప్రధాన సంపాదకులు జగన్ మోహన్ గుప్తా, ఎంఈఓ పాండురంగారెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు సురేష్, మండల కార్యవర్గ సభ్యులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పాక్షికంగా నివాసాలు దెబ్బతిన్నాయి

### పూర్తిగా అద్భుతమైన చంద్రకళ కు ఇందిరమ్మ ఇంటి పథకంలో ఆర్థిక సహాయం అందిస్తాం

### టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి) :**గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చాలా ప్రాంతాల్లో కొన్ని నివాసాలు దెబ్బతిన్నాయి. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ లో చంద్రకళ అనే మహిళ ఇల్లు పాక్షికంగా ధ్వంసం అయింది. ఈ ఇంటిని టిపిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. బాధిత మహిళను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పునర్నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇంటి పథకంలో ఆర్థిక సహాయం చేయనున్నట్టు రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, బాకీ, తూము సంతోష్, మేకల రమేష్, గోవిందు, నాగరాజు, భాస్కర్, సోను, మేఘనాథ్, శ్రావణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి తెలంగాణ రోలర్

### స్కేటింగ్ ఇన్ లైన్ హాకీ ఇండిపెండెన్స్ డే కప్ ముగింపు వేడుకల్లో

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న

### ఎల్బీనగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం స్కేటింగ్ గ్రౌండ్ లో మొదటి తెలంగాణ రోలర్ స్కేటింగ్ అండ్ ఇన్ లైన్ హాకీ ఇండిపెండెన్స్ డే కప్ మూడు రోజులపాటు విజయవంతంగా నిర్వహించబడినది. ఈ ఆటలో భాగంగా రోలర్ హాకీ మరియు ఇన్ లైన్ హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ లో కేటగిరి వారిగా క్యాడేట్, సబ్ జూనియర్, జూనియర్ మరియు సీనియర్ గ్రూపులుగా క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో స్థానిక బిఆర్ఎస్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వనస్థలిపురం స్కేటింగ్ రింకును ఇండోర్ రింకుగా మార్చడానికి తన వంతు కృషి చేస్తానని అన్ని సదుపాయాలు కల్పిస్తానని దానితోపాటు పిల్లలకు యువతకు ఉపయోగపడేలా నియోజకవర్గంలోని నూతనంగా గ్రౌండ్స్ అభివృద్ధి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమం విజయవంతం గా నిర్వహించిన ఈవెంట్ ఆర్గనైజింగ్ చైర్మన్ టంగుటూరి నాగరాజును మరియు (జక్కిడి చారిటబుల్ ట్రస్ట్) తరఫున ఈవెంట్ కు స్పాన్సర్ అయిన యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

ఇన్లైన్ హాకీ విజేతల వివరాలు

సీనియర్ విభాగం

- అవెంజర్స్ - గోల్డ్
- వారియర్స్ - సిల్వర్
- వెలాసిటీబి బ్రాంజ్

సబ్ జూనియర్ విభాగం

- పాంథర్స్ - గోల్డ్
- వారియర్స్ - సిల్వర్
- టూసర్స్ - బ్రాంజ్

రోలర్ హాకీ విజేతల వివరాలు

సీనియర్ విభాగం

- రోలర్ ఈగల్స్ - గోల్డ్
- రోలర్ స్పార్టన్స్ - సిల్వర్
- రోరింగ్ రాప్టర్స్ - బ్రాంజ్

సబ్ జూనియర్ విభాగం

- రోలర్ స్పార్టన్స్ - సిల్వర్
- మైటీ లయన్స్ - బ్రాంజ్



ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ, రంగారెడ్డి జిల్లా ఒలింపిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మనోహర్, గడ్డిఅన్నారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ టంగుటూరి నాగరాజు, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి, ఈవెంట్ అఫీషియల్స్ శ్రీను , అజయ్ , అబూద్ ఖురేషి సత్యం, ఆకాష్మై అభిలాష్ నాగరాజు, రాజు, ముస్తఫా, అహ్మద్ ప్రవీణ్, అహ్మద్, ప్రేక్షకులు, పేరెంట్స్, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా నిర్వహించిన ఈవెంట్ ఆర్గనైజింగ్ చైర్మన్ టంగుటూరి నాగరాజును మరియు ఈవెంట్ స్పాన్సర్ యువ నాయకుడు జక్కిడి రఘువీరారెడ్డికి క్రీడాకారులు ,క్రీడాకారుల తల్లిదండ్రులు ఈవెంట్ అఫీషియల్స్, క్రీడాభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## జవహర్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనక దుర్గాదేవి, శ్రీతల దేవి, కాళికాదేవి ఆలయంలో అమ్మవార్ల 29వ వార్షిక మహోత్సవం

### ముఖ్య అతిథిగా బాలానగర్ ఏసీపీ పింగళి నరేష్ రెడ్డి

**బాలానగర్, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనక దుర్గాదేవి, శీతల దేవి, కాళికాదేవి ఆలయంలో అమ్మవార్ల 29వ ప్రతిష్టాపన వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో దోర్భాల కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి, ఇండస్ట్రియల్ ట్రాన్స్ పోర్ట్ శివారెడ్డిని, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ ఆర్. కె. రాజు హాజరై హోమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జవహర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దేవాలయ కమిటీ సభ్యులు బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి , శివారెడ్డి, ఆర్ కె రాజు లను శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ



కార్యక్రమంలో జవహర్ నగర్ దేవాలయ కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, కుక్కల రాము ముదిరాజ్, ఎస్ఆర్ ఎంటీ వెంకటేష్, శ్రీనివాస్ చారి, దుర్గాప్రసాద్, యు. రవీందర్ కె. లింగం, ఎల్వీ శ్రీకాంత్ రమేష్ గౌడ్, యు. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మ పరిరక్షణ కోసం పనిచేయడమే

# విశ్వహిందూ పరిషత్తు లక్ష్యం

**హిందూ ధర్మం ఆలయాల పరిరక్షణ కోసం కృషి చేయాలి**

**రావిరాల గ్రామంలో 42 వారం హనుమాన్ చాలీసా పారాయణం**

**విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్**



**మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి)** ధర్మ పరిరక్షణ కోసం పనిచేయడమే విశ్వహిందూ పరిషత్తు లక్ష్యం అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు సౌకుంట్ల శ్రీనివాస్ అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పడి 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో దిగ్విజయంగా గత 42 వారాల నుండి హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుంది. ఈరోజు 42 వారం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులు సౌకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ మాత, గోమాత, ఆలయాలు, ధర్మ గ్రంథాలు స్వామీజీల పరిరక్షణ కోసం ఏర్పడి నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. హిందూ ధర్మం కోసం హిందువుల పరిరక్షణ కోసం హిందువులపై దాడులు జరగకుండా ప్రతి ఒక్కరం ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఉంటూ వాటిని ఎదుర్కొనే విధంగా ప్రతి ఒక్కరం ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరం శనివారం మంగళవారం నాడు ప్రతి గ్రామంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని అన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందని ధర్మో రక్షిత రక్షితః హిందువులు ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని అన్నారు. రావిరాల గ్రామంలో హనుమాన్ చాలీసా 50 వారం నాడు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసి హనుమాన్ చాలీసా ను పెద్ద ఎత్తున చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ పెద్దలు భక్తులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల బాలిక హత్యకు గురి కావడం చాలా బాధాకరం

**బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** పట్టపగలు పదేళ్ల బాలిక ఇంట్లోనే హత్యకు గురవడం చాలా బాధాకరమని, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి సంగీత్ నగర్ లో సోమవారం బాలిక సహస్ర హత్యకు గురైన విషయం తెలిసిందే. మంగళవారం రమేష్ స్థానిక నాయకులతో కలిసి సంఘటనా స్థలాని పరిశీలించారు. పోలీసులను స్థానికులను కలిసి ఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి సహస్ర హత్యను ఆయన ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిందితులను పోలీసులు త్వరలోనే పట్టుకుంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్ ,మేకల రమేష్, గోవిందు, నాగరాజు ,భాస్కర్ ,సోను, మేఘనాథ్, శ్రావణ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

**బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి.**

**తిరుమలగిరి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని బేగంపేట ఎసిపి గోపాలకృష్ణమూర్తి కోరారు. మంగళవారం బేగంపేట డివిజన్ లోని బోయినపల్లి గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి ఎసిపి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆన్‌లైన్ ద్వారా గణేష్ మండపాల ఏర్పాటు గురించి సకాలంలో తెలియజేయాలని,తద్వారా సిబ్బందిని కేటాయించడానికి వీలు ఉంటుందని ఎసిపి తెలిపారు .అదేవిధంగా నిర్వాహకులు పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన విగ్రహాలను పూజించాలని కోరారు.తాత్కాలికంగా మండపాలను విద్యుత్ స్తంభాలు,రహదారులకు దూరంగా సురక్షితమైన ప్రదేశాలలో నిర్మించాలని,ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని,ముఖ్యంగా




విగ్రహాలను మండపాలకు తరలింపు సమయాల్లో అదేవిధంగా నిమజ్జనం చేసే సమయాల్లో పోలీస్,మున్సిపల్ ఇతర ప్రభుత్వ శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డిజె ,పటాకులు కాల్చడం నిషేధించినట్లు తెలిపారు.స్పీకర్ వినియోగం,వాల్యూమ్ స్థాయిలపై పరిమితులు పాటించాలని,ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో మండపాల వద్ద మైకులు వినియోగించవద్దని తెలిపారు.జనసమూహాన్ని నివారించేందుకు తగినంత మంది వాలంటీర్లను నియమించాలని,కనీసం ఇద్దరు వాలంటీర్లు 24గంటలు ఉండేలా చూసుకోవాలని, గణేష్ మండపాల చుట్టు ముఖ్యంగా సామాజికంగా సున్నితమైన ప్రాంతాలలో తాత్కాలిక సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,మండపాల ప్రాంగణంలో తగినన్ని అగ్నిమాపక పరికరాలు ఉండేలా చూసుకోవాలని,మండపాల చుట్టు జూదం,మద్యం సేవించడం ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు పూర్తిగా నిషేధం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బోయినపల్లి సిఐ తిరుపతి రాజు,ఎస్సైలు శివశంకర్,గణేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డుపై ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలి

**బీజేపీ నేత శివకుమార్ యాదవ్ డిమాండ్**



**హైదరాబాద్, ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి) :** మూసీనది ముంపు నుంచి పరిరక్షించేందుకు వంద ఫీట్ల జియాగూడ బైపాస్ రోడ్డుపై ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలని బీజేపీ కార్వాన్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ శివకుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో మూసీనదిలో వరద ఉధృతి పెరిగి పురానాపూల్ వంతెన పక్క నుంచే కార్వాన్ రింగ్ రోడ్ సమీపం వరకూ విస్తరించిఉన్న వంద ఫీట్ల జియాగూడ బైపాస్ రోడ్డు పూర్తిగా ముంపునకు గురైన విషయం తెల్సిందే బీజేపీ నేతలు సుదర్శన్, రమేష్ లోగ్లే తదితరులతో పాటు శివకుమార్ యాదవ్ ముంపునకు గురైన జియాగూడ బైపాస్ రోడ్డును సందర్శించి అక్కడ నీటి మట్టం.. బురద.. వ్యర్థాలు.. నెలకొన్న సమస్యలు, పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ వరదలొచ్చిన ప్రతీసారి మూసీనదిలోకి నీరొదలడంతో పురానాపూల్ చౌరస్తా నుంచి కార్వాన్ మొఘల్కా నాలా వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల మేర వ్యాపించిఉన్న 100 ఫీట్ల బైపాస్ రోడ్డు పూర్తిగా ముంపునకు గురై రోడ్డు కొట్టుకుపోవడం, రిటైనింగ్ వాల్స్ దెబ్బతినడం ట్రాఫిక్ స్తంభించిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని వాపోయారు. అందువల్ల బైపాస్ రోడ్డుపై శాశ్వతంగా ఫ్లైఓవర్ వంతెన నిర్మిస్తే ముంపు సమస్యకు చెక్ పెట్టవచ్చునని, ఈ విషయంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# కొమ్మోనిబావికి బీటీ రోడ్డు వేయాలని నిరసన

**సిపిఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముందు ధర్నా**




**యాచారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):** రోజు కురుస్తున్న వర్షాలతో నందివనపర్తి అనుబంధ గ్రామమైన కొమ్మోనిబావి రోడ్డు బురదమయం కాగా అధికారులు ఎవరూ పట్టించు కోవడం లేదని కొమ్మోని బావికి చెందిన పలువురు గ్రామస్తులు అన్నారు. కొమ్మోనిబావికి బీటీ రోడ్డు వేయాలని నందివనపర్తి గ్రామ పంచాయతీ ముందు దాదాపు రెండు గంటలపాటు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతి అందజేశారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడారు. రోడ్డు విషయమై గ్రామ ప్రత్యేక అధికారి, డిఈ శ్రీనివాస్ ఫోన్లో సంభాషించారని వర్షాల కారణంగా బురదమయమైన రోడ్డును తాత్కాలిక ప్రాతిపదికన మొరం వేయించి పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నేటి లోపు మొరం వేయించకపోతే ఎంపీడీవో వద్ద ధర్నాకు దిగుతామని అన్నారు. మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొమ్మోని బావి నుంచి నంది వనపర్తికి వచ్చి పెన్షన్లు, రేషన్ బియ్యం తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. దీంతో పింఛన్లు ఇవ్వడానికి పంచాయతీ కార్యదర్శి అంగీకరించినట్లు తెలిపారు. పెన్షన్లు ఇచ్చినట్టుగానే రేషన్ బియ్యం కూడా అక్కడే ఇవ్వాలని డిమాండ్ చేశారు.